ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 17.07.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. 2047 కల్లా భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆశయానికి వ్యవసాయం, తత్ సంబంధిత రంగాలు కీలకంగా పని చేస్తాయని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.
2. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఈరోజు మొహరం పాటిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
3. ఒమన్ లోని మస్కట్ లో అల్బిన్ అబీ తాలిబ్ మసీదుపై జరిగిన దాడిలో ఒక పోలీసుతో సహా 9మంది మరణించారు. 28 మంది గాయపడ్డారు.
4. ఏషియా కప్ టి20 క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనేందుకు భారత మహిళల క్రికెట్ జట్టు నిన్నకొలంబో చేరుకుంది.

--------

**SHIVRAJ – AGRICULTURE**

2047 కల్లా భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆశయానికి వ్యవసాయం, తత్ సంబంధిత రంగాలు కీలకంగా పని చేస్తాయని కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమం శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. కొత్త ఢిల్లీలో నిన్న జరిగిన భారత వ్యవసాయ పరిశోధనా మండలి 96వ స్థాపన దినోత్సవాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ, పంటల దిగుబడి పెంచడానికి రైతులతో శాస్త్రవేత్తలు ప్రత్యక్ష సంబంధాలు ఏర్పరుచుకోవాలని తెలిపారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయాలన్న ప్రభుత్వ

లక్ష్యం నెరవేరాలంటే శాస్త్రవేత్తలు, విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, కృషివిజ్ఞాన కేంద్రాలు సంఘటితంగా కృషి చేయాలన్నారు. వ్యవసాయం ప్రభుత్వ ప్రాధాన్యాంశమని, వ్యవసాయ రంగంలోనే కాకుండా మత్స్య, పాడిరంగాల్లో కూడా స్వయం సమృద్ధి సాధించిందని కేంద్ర మంత్రి చెప్పారు.

**NSD**

**Pm Ashadhi ekadashi**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పాండురంగ విఠలుని ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి స్ఫూర్తినిస్తుందని సామాజిక మాధ్యమ పోస్టు ద్వారా నరేంద్రమోదీ తెలియజేశారు. ఈ పండుగ వల్ల ప్రజలలో భక్తి, వినయం, కరుణ, పెంపొంది పేద ప్రజలకు శ్రద్ధతో సేవ చేయడానికి స్ఫూర్తి నిస్తుందని ప్రధానమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

**- ఎస్ ఎస్ డి**

**Andhra Pradesh - Amit Shah**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొత్తఢిల్లీలో నిన్న రాత్రి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను కలిశారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గురించి ఇప్పటికే విడుదల చేసిన శ్వేత పత్రాలలోని అంశాల గురించి అమిత్ షాకు వివరించారు. గత ప్రభుత్వం లో జరిగిన ఆర్థికపరమైన అసమర్ధ నిర్వహణ, ఆంధ్ర ప్రదేశ్ కి హాని కల్గించే విధంగా జరిగిన అవినీతి గురించి వివరించారు. కేంద్రం, రాష్ట్రం సంయుక్తంగా సమగ్రమైన పునరుద్ధరణ ప్రణాళికను రూపొందించడం వలన రాష్ట్రం ఆర్థికంగా కోలుకుంటుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## TELANGANA-MUHURRAM (WITH V/C)

దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఈరోజు మొహరం పాటిస్తున్నారు. సంప్రదాయబద్ధ తాజియా ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్ జంట నగరాలలో ఈరోజు

తాజియా ప్రదర్శనలు, ప్రత్యేక ప్రార్ధనా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందుకోసం గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. మొహరం ప్రదర్శన ఈ మధ్యాహ్నం ముగుస్తుంది. మహమ్మద్ ప్రవక్త మనుమడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన ప్రాణ త్యాగాన్ని పురస్కరించుకుని ఈ దినం పాటిస్తారు. కరుణ, సమానత్వం, ధర్మం, న్యాయం కోసం ఆయన కర్బాల లో చేసిన త్యాగానికి గుర్తింపుగా మొహరం పాటిస్తారు.

**NSD**

## DAY OMAN-SHOOTING

ఒమన్ లోని మస్కాట్ లో అల్బిన్ అబీ తాలిబ్ మసీదుపై జరిగిన దాడిలో ఒక పోలీసుతో సహా 9మంది మరణించారు. 28 మంది గాయపడ్డారు. ఈమేరకు భారత రాయబార కార్యాలయం సామాజిక మాధ్యమం 'ఎక్స్' లో పేర్కొంది. కాగా గత రాత్రి జరిగిన తుపాకీ కాల్పుల్లో ఒక భారతీయుడు చనిపోయారని కూడా తెలియచేసింది. ఈ కాల్పుల్లో గుర్తు తెలియని ముగ్గురిని భద్రతా సిబ్బంది అక్కడికక్కడే కాల్చి చంపారు. మహమ్మద్ ప్రవక్త మనుమడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ అమరత్వ దినం సందర్భంగా జరుపుకునే అషురా సందర్భంగా గుర్తు తెలియని వ్యక్తులు, పోలీసుల మధ్య ఈ కాల్పులు జరిగాయి.

**NSD**

## PERU-ACCIDENT

పెరు దక్షిణ ప్రాంతంలోని అయకుచో లో నిన్న జరిగిన బస్సు ప్రమాదంలో 26 మంది మరణించగా, 12 మందికి పైగా గాయపడ్డారు. 40 మంది ప్రయాణికులతో లిమా నుంచి అయకుచో ప్రయాణిస్తున్న ఈ బస్సు లాస్ట్ లిబర్టెడ్ టూరిస్ట్ రహదారి వద్ద అదుపుతప్పి 200 మీటర్ల లోతున లోయలోకి పడిపోయిందని స్థానిక అధికారులు తెలియజేశారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తమై ఆసుపత్రికి తరలించారు. పెరులో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, మూడు కోట్ల 40 లక్షల జనాభా కలిగిన పెరులో గత సంవత్సరం 87 వేల ప్రమాదాలు సంభవించగా, 3 వేల వంద మంది మరణించారని వార్తలను బట్టి తెలుస్తోంది.

**AMARNATH YATRA- JAMMU**

కశ్మీర్ లోయలో అమర్ నాథ్ గుహాలయంలో నిన్న సాయంత్రం 13 వేల మంది భక్తులు మంచు లింగం దర్శనం చేసుకున్నారు. బల్తాల్ , చందన్ వాడీ మార్గంలో నిన్న సాయంత్రం గుహాలయానికి చేరుకున్న భక్తులు స్వామి వారి దర్శనం పూర్తి చేసుకున్నారని అధికార వర్గాలు తెలియచేసాయి. వీరిలో 8500 మంద పురుషులు, 3 వేల 236 మంది మహిళలు, 80 మంది సాధువులు, 1395 మంది సేవాదారులు మొదలైనవారున్నారని పేర్కొన్నారు. 52 రోజుల పాటు జరిగే ఈ యాత్ర గత నెల 29వ తేదీన ప్రారంభమైంది. ఇప్పటివరకు 3 లక్షల 38 వేల 143 మంది మంచు లింగ దర్శనం చేసుకున్నారు. ఇలావుండగా 3 వేల 740 మంది భక్తులతో కూడిన అమర్ నాథ్ గుహాలయ దర్శనానికి 20వ బృందం ఈరోజు తెల్లవారుఝామున జమ్మూలోని భగవతీనగర్ యాత్రీ నివాస్ నుంచి బయలుదేరి వెళ్ళింది.

**NSD**

**HC – Mamata**

పశ్చిమ బెంగాల్ గవర్నర్ సివి ఆనంద్ బోస్ కు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, తృణమూల్ కాంగ్రెస్ నేతలు,  సామాజిక మాధ్యమంలో ఏవిధమైన పరువు నష్టం, తప్పుడు ప్రకటనలు చేయకుండా అడ్డుకుంటూ కలకత్తా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పశ్చిమ బెంగాల్ గవర్నర్ దాఖలు చేసిన పిటిషన్ పై జస్టిస్ కృష్ణారావు నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం మమతాబెనర్జీ, ఇతర తృణమూల్ కాంగ్రెస్ నేతలు వచ్చే నెల 14 వరకు ఏ విధమైన అభ్యంతరకరమైన సమాచారాన్ని సామాజిక మాధ్యమం ద్వారా ప్రకటించకూడదని ఉత్తర్వులు జారీ చేసింది. గవర్నర్ బోస్ రాజ్యాంగపరమైన అధికారాన్ని కలిగిన వ్యక్తి అని, వ్యక్తిగత దూషణ చేయకూడదని హైకోర్టు తెలియజేసింది. వాక్ స్వాతంత్ర్యం ముసుగులో వ్యక్తి కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగేలా ప్రకటనలు చేయకూడదని న్యాయస్థానం స్పష్ట చేసింది.

- ఎన్ ఎస్ డి

**KERALA-RAIN** :

కేరళలో భారీ వర్షాలు కొనసాగుతుండడంతో ఎనిమిది జిల్లాల్లో విద్యాసంస్థలకు ఈరోజు అధికారులు సెలవు ప్రకటించారు. కన్నూర్, కోజికోడ్, వయనాడ్, పాలక్కాడ్, త్రిసూర్, ఇడుక్కి, అలప్పూజ, కొట్టాయం జిల్లాలో సెలవులు ప్రకటించారు. ట్యూషన్స్ సెంటర్లు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రొఫెషనల్ కళాశాలలతో సహా అన్ని విద్యాసంస్థలకు ఈ సెలవు వర్తిస్తుందని జిల్లా కలెక్టర్లు తెలియచేశారు. అయితే ఇంతకుముందు ప్రకటించిన పరీక్షల తేదీల్లో మాత్రం ఎటువంటి మార్పులు ఉండవని జిల్లా కలెక్టర్లు స్పష్టం చేశారు. రానున్న 4రోజుల్లో రాష్ట్రంలో భారీవర్షాలు కొనసాగుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. జాతి విపత్తు నిర్వహణ దళానికి చెందిన 9 బృందాలు, సైన్యం, ఇండో టిబెటన్ దళం, సి ఆర్ పి ఎఫ్ బృందాలు అత్యవసర సేవలకై రాష్ట్రానికి చేరుకున్నాయి. మలప్పురం, కోజికోడ్, వయనాడ్, కన్నూర్, కాసర్ గడ్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. పథ్థనం తిట్ట, ఇడుక్కి, అలప్పూజ, కొట్టాయం, ఇడుక్కి, ఎర్నాకులం, త్రిసూర్, పాలక్కాడ్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. కేరళ, కర్ణాటక లక్షద్వీప్ కోస్తా ప్రాంతాల్లో మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్ళరాదని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది.

- ఎస్ ఎస్ డి

**WOMEN CRICKET**:

ఏషియా కప్ టి20 క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనేందుకు భారత మహిళల క్రికెట్ జట్టు నిన్నకొలంబో చేరుకుంది. శుక్రవారం శ్రీలంకలోని దంబుల్లాలో ఈ టోర్నమెంట్ ప్రారంభమవుతుంది. భారత క్రికెట్ జట్టుకు హర్మన్ కార్ నేతృత్వం వహిస్తున్నారు. ప్రారంభ మ్యాచ్లో భారత్ తన చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్తో తలపడుతుంది. గ్రూప్ 'ఎ' లో పాకిస్తాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నేపాల్ తో కలిసి భారత్ ఆడుతుండగా గ్రూప్ బి లో శ్రీలంక మలేషియా, థాయిలాండ్, బంగ్లాదేశ్ జట్లు ఉన్నాయి.

- ఎస్ ఎస్ డి

**ADD KERALA RAIN**

As heavy rains continue to lash across Kerala,widespread damage is being reported mainly in North and Central Kerala. High alert continues in hilly and riverside regions. Relief camps are opened in affected districts. Night travel to the hilly regions are prohibited. Tourist spots in Palakkad and Idukki districts are closed. 9 teams of NDRF is in the state. Army, Indo-Tibetan Force and CRPF teams are also prepared for any exigencies in the State. As sea remains rough, fishing is banned in Kerala, Karnataka and Lakshadweep coasts.

**TELANGANA-MUHURRAM (WITH V/C)**

The Ashura-e-Muharram is being observed with due reverence and solemnity in various parts of Telangana, especially in Hyderabad today, marking the martyrdom of Prophet Muhammad's grandson, Hazarat Imam Hussain and his companions. Their martyrdom is remembered for upholding righteousness and justice in Karbala for centuries. Amidst tight security arrangements, the traditional processions taken out at different parts of the Twin Cities of Secunderabad and Hyderabad will culminate later this afternoon. More from Our Correspondent:

- **(V/C-LAKSHMI)**

***Amidst tight security arrangements, the stage is all set for the Bibi ka Alam procession to be taken out from Bibi ka Alawa in Dabeerpura of Old City Hyderabad later this afternoon, marking the tenth day of Muharram month of the Hijri calendar. The procession will be covering a distance of nine kilometres and passes through Yakutpura Road, Etebar Chowk, the historic Charminar, Mir Alam Mandi among others before culminating at Chaderghat. Dozens of processions from various parts of the city will merge into the main procession. Along the traditional processions, mourners march while whipping themselves with sharp objects. People line up on the route to have a glimpse of the procession and to offer Dhatti to the Bibi ka Alam. The Hyderabad police have stepped up security arrangements for the smooth***

***conduct of the procession. Barricades and barbed wire have been placed to avoid public movement when the Alam, dated back to the Qutb Shahi period, is taken along its designated route. Lakshmi, Akashvani News, Hyderabad***

**HC – MAMATA**

The Calcutta High Court has issued a temporary restraining order against West Bengal Chief Minister Mamata Banerjee and other TMC leaders, preventing them from making "any defamatory or incorrect statement" against Governor CV Ananda Bose on social media platforms. In its ruling, a single-judge bench led by Justice Krishna Rao issued an interim order in the defamation suit filed by the West Bengal Governor, restraining Mamata and other Trinamool Congress leaders from making any defamatory statements on social media till August 14. The high court emphasised that Governor Bose holds a constitutional authority position and cannot be subjected to personal attacks. The court observed that the right to freedom of speech and expression is not an unrestricted right in the guise of which defamatory statements can be made to tarnish the reputation of a person.

**PERU-ACCIDENT**

In Peru, at least 26 people were killed and over a dozen other injured in a passenger bus accident in the southern region of Ayacucho. According to local authorities, the bus veered off the road and plunged into a ravine approximately 200 meters deep along the Los Libertadores highway yesterday. The bus, carrying around 40 passengers, was en route from Lima to Ayacucho. Those injured were swiftly transported to hospitals for treatment. According to media reports, Accidents are frequent on Peru's often winding, mountainous roads due to speeding, poor road upkeep, a lack of traffic signs and lax enforcement of driving rules. Last year, the country of 34 million people registered more than 3,100 deaths from more than 87,000 traffic accidents.

**AMARNATH YATRA- JAMMU**

Another batch of 3740 pilgrims left Bhagwati Nagar Yatri Niwas base camp in Jammu for the Kashmir valley to perform pilgrimage to Amarnath Cave Shrine. The pilgrims left the base camp in a cavalcade of 127 vehicles early this morning. The batch included 2734 Men, 952 Women, 09 Children, 39 Sadhus & 06 Sadhvies ( female sadhus). Of these 1435 pilgrims left for Baltal base camp at 3:05 AM and 2305 for Pahalgam base camp at 3:55 AM from where they will proceed for their further journey to the holy cave.

**AMARNATH YATRA- SRINAGAR**

In the Kashmir Valley, over 13,000 pilgrims paid obeisance of Ice Shivlingam in Himalayan cave of Shri Amarnath Ji situated at an altitude of 3888 meters in South Kashmir's Lidder Valley by last evening from twin tracks of Baltal and Chandanwari as well as through special choppers. Officials said that the pilgrims who paid obeisance included 8500 male, 3236 female, 80 Sadhus, three others besides 1395 service providers and security personnel. With this, the total number of yatris visiting the holy cave in last 18 days since the 52-day pilgrimage started on June 29 this year has touched 3,38,143. Out of them, majority of pilgrims have returned to their respective home states. Meanwhile, the fresh 20th batch of Shri Amarnath Ji Yatris comprising 3740 pilgrims have left the Bhagwati Nagar Yatri Niwas at Jammu in the wee hours today towards the Kashmir Valley in a cavalcade of 127 vehicles amid tight security cover. The Yatris were seen quite enthusiastic and chanting Shiv Bhajans, Har Har Mahadev, Bum Bum Bole and other Vedic Hymns quite eager to perform the holy pilgrimage of Shri Amarnath Ji in south Kashmir.

**SHIVRAJ - AGRICULTURE**

Union Agriculture Minister Shivraj Singh Chouhan has said that Agriculture and agriculture related sectors will play an important role in Prime Minister Narendra Modi's resolve to make India developed by 2047. Speaking on the occasion of 96th Foundation and Technology Day of the Indian Council of Agricultural Research in New Delhi

yesterday, Mr Chouhan said, Agriculture is the soul of Indian economy and farmers are its backbone. He said, farmers and farming are the top priority of the government and Prime Minister Modi has set a target of doubling the income of farmers. On the occasion, Mr Chouhan released 25 varieties of crops and dedicated some products to farmers.

**DAY OMAN-SHOOTING**

In Oman, nine people, including a policeman, have been killed and 28 others injured in an attack on Ali bin Abi Talib mosque in Muscat. The Indian embassy in Oman informed about the casualties on the social media platform X and also stated that another Indian had been injured in the gun attack last night. The three unidentified gunmen were killed on the spot during the exchange of gunfire with Omani security troops. The shooting occurred on the eve of Ashura, an annual day of mourning commemorating the 7th-century martyrdom of the Prophet Muhammad's grandson, Hussain. Meanwhile, the US Embassy in Muscat has also issued a security alert following the shooting. This is the first attack on a Shiite mosque in Oman. Islamic State claimed responsibility for the attack.

**PM - ASHADHI EKADASHI**

Prime Minister Narendra Modi has greeted people on the occasion of Ashadhi Ekadashi. In a social media post, Mr. Modi hoped that the blessings of Bhagwan Vitthal always remain upon everyone and inspire to build a society filled with joy and prosperity. He also hoped that this occasion will inspire devotion, humility, compassion, and motivate to serve the poorest of the poor with diligence.

**ANDHRA PRADESH-AMIT SHAH**

Andhra Pradesh Chief Minister Nara Chandrababu Naidu met with Union Home Minister Amit Shah in New Delhi last night. During their meeting, the Chief Minister briefed the Home Minister on the state's financial situation and the findings of the four White Papers that were released. Mr. Naidu highlighted that economic mismanagement,

severe inefficiencies, and widespread corruption during the previous government's tenure have significantly harmed Andhra Pradesh. He expressed confidence that both the Centre and the State will collaborate on formulating a comprehensive recovery plan to restore the state's economy.